


ఆర్ఎన్ఐ/2009/ 28733

స్థాపితం : 2003

# ఆంధ్రనాడు

తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 48 తిరుపతి తేది : మంగళవారం 19 మే 2026 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISRICTS



## సమస్యలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలి

- ఉగ్రవాదంపై పోరుకు నార్వే బాసట
- ప్రధాని మోడీ కృతజ్ఞతలు
- సైనిక చర్యలు పరిష్కారం కాదని ఉద్ఘాటన
- అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవశ్యం

**ఓస్లో – ఆంధ్రనాడు, మే 18**

ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి నార్వే మద్దతునిచ్చినందుకు ప్రధాని నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలియచేశారు. అంతర్జాతీయంగా ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించేందుకు నిబద్ధతతో పనిచేయాలని ఇరు దేశాలు సోమవారం నిర్ణయించాయి. నార్వేలో భారత ప్రధాని - మిగతా 2లో..

## ఇరిగేషన్ క్యాలెండర్‌లోకి
# మరో 11 ప్రాజెక్టులు..

- మొత్తం 36 ప్రాజెక్టుల పనులపై సీఎం చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- 2027 ఏప్రిల్ నాటికి పోలవరం నిర్వాసితుల తరలింపు పూర్తి చేయాలని ఆదేశం
- వెలిగొండ, హంద్రీ-నీవా పనులను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం
- ఖరీఫ్ సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీరివ్వాలని సూచన



**అమరావతి – ఆంధ్రనాడు, మే 18**

రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రకటించిన ఇరిగేషన్ క్యాలెండర్‌కు అదనంగా మరో 11 ప్రాజెక్టులను చేర్చి, వాటిని ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఇరిగేషన్ క్యాలెండర్‌లోని మొత్తం ప్రాజెక్టుల సంఖ్య 36కు చేరింది. సోమవారం సచివాలయంలో జలవనరుల శాఖపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. ఇటీవల కలెక్టర్ల సమావేశంలో 25 ప్రాజెక్టులతో ఇరిగేషన్ క్యాలెండర్‌ను ప్రకటించిన సీఎం, తాజా సమీక్షలో - మిగతా 2లో..



## ఖైదీల సత్ప్రవర్తనకే జైళ్లు

- తిరుపతి సబ్ జైలును సందర్శించిన హోంమంత్రి అనిత

**తిరుపతి – ఆంధ్రనాడు, మే 18:**

ఖైదీల్లో సత్ప్రవర్తన తీసుకురావడానికే జైళ్లు ఉన్నాయని హోం మంత్రి అనిత అన్నారు. తిరుమల శ్రీవారిని సోమవారం ఆమె దర్శించుకున్నారు. అనంతరం తిరుపతి సబ్ జైలును సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తిరుపతి సబ్ జైల్ ప్రస్తుత విస్తీర్ణం 70 సెంట్లుగా ఉందని, ఇది చాలదని, 120 మంది ఉండాల్సిన సబ్ జైల్లో అదనంగా మరో 40 మంది ఉన్నారని తెలిపారు. దీన్ని ఇక్కడే విస్తరించాలా, - మిగతా 2లో..

## అగ్నిజ్వాలల మధ్య భక్తుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం
# ముత్తుమారమ్మ అగ్నిగుండ ప్రవేశం



- భక్తిశ్రద్ధలతో పొంగళ్లు నిర్వహించిన మహిళలు
- ముత్తు మారమ్మ అగ్నిగుండ ప్రవేశాన్ని తిలకించేందుకు పోటెత్తిన భక్తుల సందోహం
- పోలీసు బందోబస్తు నడుమ గంగజాతర...
- గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్...

**కుప్పం – ఆంధ్రనాడు, మే 18:**

శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో భాగంగా సోమవారం అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం అంగరంగ వైభవంగా నిర్వహించా రు. శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో భాగంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో మహిళా భక్తులు పొంగళ్లు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం 6:20 గంటలకు అగ్నిగుండం ప్రవేశించే స్థలంలో భూమి పూజ కార్యక్రమం చేపట్టారు. ఉదయం 9 గంటలకు పెద్ద బావి వద్ద పూజా కార్యక్రమం ముగించుకొని ముత్తు మరియమ్మ అభిషేకానికి ఊరేగింపుగా కుండలో పాలు తీసుకు వచ్చారు. ఉదయం 10 గంటలకు ముత్తు మరియమ్మ అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించా రు.

మధ్యాహ్నం 1:00 గంటకు అగ్నిగుండ పూజారాధన భక్తిశ్రద్ధలతో ఆలయ పూజారుల బృందం వారు నిర్వ హిం చారు. శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మకు ప్రత్యేకా భిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ సమీ పంలో ఏర్పాటు చేసిన అగ్ని గుండానికి ఆనవాయితీగా వస్తున్న వంశస్థులతో వేదపండితులు పూజలు చేయించి, అగ్ని గుండాన్ని వెలిగించారు. జాతర సందర్భంగా అమ్మవారి నగలు సారెను దేవదాయ శాఖ అధికారులు, పూజారుల బృందం డప్పు వాయిద్యాల నడుమ పట్టణంలో ఊరేగించి ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తాదులకు - మిగతా 2లో..

## రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు

- ప్రతి పేద విద్యార్థికి కార్పొరేట్ స్థాయి విద్య : మంత్రి నారాయణ



**నెల్లూరు – ఆంధ్రనాడు, మే 18:**

రాష్ట్ర వ్యాప్తంగా రూ.14,000 కోట్లతో అమృత్ పథకం కింద పనులు జరుగుతున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నదీ జలాలను అందిస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరులోని 54వ డివిజన్‌లో 350 కిలోలీటర్ల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంకు నిర్మాణానికి సోమవారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ...ప్రతి పేద - మిగతా 2లో..



## రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం

- మంత్రి నారా లోకేష్

**న్యూఢిల్లీ– ఆంధ్రనాడు, మే 18**

ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ న్యూక్లియర్ ఆర్థిక వ్యవస్థలో నమ్మకమైన గ్లోబల్ భాగస్వామిగా నిలబెట్టడమే తమ ధ్యేయమని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ప్రపంచ న్యూక్లియర్ ఎనర్జీ పరిశ్రమ కొత్త దశలోకి ప్రవేశిస్తున్ననేపథ్యంలో రాష్ట్రం కీలకంగా మారగలదని అన్నారు. న్యూక్లియర్ ఎనర్జీ ఇనిస్టిట్యూట్ (ఎన్ఇఐ), యుఎస్-ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ఫోరం (యుఎస్ఐఎస్‌పిఎఫ్) సంయుక్తంగా యుఎస్ ఎగ్జిక్యూటివ్ న్యూక్లియర్ - మిగతా 2లో..

# ఖరీఫ్ సాగునీటి విడుదలకు షెడ్యూల్

- మంత్రులు రామానాయుడు, అచ్చెన్నాయుడు

**అమరావతి – ఆంధ్రనాడు, మే 18**



గోదావరి డెల్టాకు జూన్ ఒకటి నుంచి సాగు నీటిని విడుదల చేయనున్నట్లు మంత్రులు నిమ్మల రామానాయుడు, కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల కింద ఉన్న ఆయకట్టుకు సాగునీటి విడుదలపై షెడ్యూల్‌ను అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో సోమవారం విడుదల చేశారు. గాలేరు -- నగరి సుజల స్రవంతి ఆయకట్టుకు జూన్ 10 నుంచి, టిజిపి కడప (ఎస్‌పివిబిఆర్ కడప)కు జూన్ 15 నుంచి సాగునీటిని విడుదల చేస్తామని తెలిపారు. ఉత్తరాంధ్రలోని వంశధార ఆయకట్టుకు జూన్ 15 నుంచి, తోటపల్లి ఆయకట్టుకు, కృష్ణా డెల్టాకు జులై ఒకటి నుంచి, ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు జులై10 నుంచి, కెసి కెనాల్, తెలుగుగంగ, ఎస్ఆర్‌బిసి, టిబిపిఎల్ఎల్‌సి, తాడిపూడి, పుష్కర ప్రాజెక్టుల ఆయకట్టులకు జులై 15 నుంచి, టిబిపిహెచ్ఎల్‌సి ఆయకట్టుకు జులై 20 నుంచి, హంద్రీనీవా సుజల స్రవంతి ఆయకట్టుకు జులై 31 నుంచి, నాగార్జున సాగర్ ఆయకట్టు జోన్ 1 (పల్నాడు, గుంటూరు, బాపట్ల)కు జులై 31 నుంచి, జోన్-2 (ప్రకాశం, మార్కాపురం) ఆయకట్టుకు ఆగస్టు చివరి వారంలో సాగునీరు విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే పెన్నా డెల్టాకు ఇప్పటికే మే-4వ తేదీ నుంచి సాగునీటిని - మిగతా 2లో..

## ఇక కార్డులతో యూరియా

- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- ఖరీఫ్‌కు పూర్తి సన్నద్ధత



**అమరావతి– ఆంధ్రనాడు, మే 18:**

రైతులకు యూరియా సరఫరాకు ప్రత్యేక కార్డుల విధానాన్ని అమలు చేయనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి కె.అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ కార్డు ద్వారా అవసరానికి అనుగుణంగా యూరియా పొందే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. ఇ-క్రాప్ నమోదు, పట్టాదారు పాస్ బుక్, తదితర - మిగతా 2లో..

# సమస్యలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

పర్యటించడం ఇదే తొలిసారి. ఉక్రెయిన్, పశ్చిమాసియాల్లో తలెత్తిన ఘర్షణలను చర్చలు, దౌత్యం ద్వారా పరిష్కరించుకోవాలని, మిలటరీ చర్చల ద్వారా కాదని ఈ సందర్భంగా మోడీ స్పష్టం చేశారు. వాణిజ్యం, ఇంధనం, అంతర్జాతీయ సహకారం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించి చర్చలు జరిపేందుకు, ఇరు దేశాల మధ్య సంబంధాలకు మరింత వూతమివ్వడానికి ఈ పర్యటన ఉద్దేశించబడింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. నార్వే ప్రధాని జోనాస్ గర్ స్టోర్‌తో మోడీ సోమవారం చర్చలు జరిపారు. ఇరు దేశాల మధ్య గల సంబంధాలను హరిత వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి తీసుకెళ్ళాలని ఇరు దేశాలు ఆదివారం అంగీకరించాయి. ఈ సందర్భంగా పునర్వినియోగ ఇంధనం, సముద్ర జలాల ఆర్థిక వ్యవస్థ, సముద్ర జలాల్లో భద్రత, వాతావరణ సహకారం వంటి అంశాలపై కూడా దృష్టి పెట్టారు. ఇండో–పసిఫిక్ చొరవలో నార్వే కూడా చేరుతోందని అన్నారు. ఇరు దేశాలు కలిసి సముద్ర జల ఆర్థిక వ్యవస్థలను, భద్రతను, సామర్థ్యాల పెంపును బలోపేతం చేసుకుంటామని చెప్పారు. అలాగే నార్వే రాజు కింగ్ హెరాల్డ్–5, రాణి సోంజాలతో కూడా మోడీ భేటీ అయ్యారు.

రెండు రోజులు జరిగే ఈ పర్యటనా కాలంలో నార్డిక్–భారత్ 3వ సదస్సు కూడా జరగనుంది. నార్వే, స్వీడన్, ఫిన్లాండ్, ఐస్‌ల్యాండ్, డెన్మార్క్ నేతలను ఒక తాటిపైకి తీసుకువచ్చేందుకు మంగళవారం జరిగే ఈ సదస్సు పహల్గాం ఉగ్రదాడి కారణంగా గతేడాది రద్దయింది. దార్శనికతతో కూడిన ప్రధాని మోడీ నాయకత్వానికి, భారత్, స్వీడన్ మధ్య సంబంధాలకు ఆయన చేసిన విశేష కృషికి గానూ రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్, డిగ్రీ కమాండర్ గ్రాండ్ క్రాస్ అవార్డును మోడీకి బహుకరించారు.

**అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవశ్యం**

అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్ళను అధిగమించాంటే అంతర్జతీయ సంస్థల్లో సంస్కరణలు తీసుకురావడం అత్యంత అవశ్యమని ప్రధాని మోడీ స్పష్టం చేశారు. మీడియాతో మోడీ మాట్లాడుతూ, ఏ సమస్యకైనా పరిష్కారం మిలటరీ ఘర్షణల్లో దొరకదని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాల్లో శాంతి దిశగా వేసే ప్రతి అడుగుకు తమ మద్దతు వుంటుందని చెప్పారు. వాణిజ్యానికి సంబంధించి భారత్, యూరప్‌లు స్వర్ణ శకంలోకి ప్రవేశిస్తున్నాయని వ్యాఖ్యానించారు. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలే ఇందుకు కారణమన్నారు.

# ఖరీఫ్ సాగునీటి విడుదలకు షెడ్యూల్

(మొదటిపేజీ తరువాయి)

విడుదల చేశామని వెల్లడించారు. అంతకుముందు రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలు, రానున్న ఖరీఫ్ సీజన్‌కు సాగునీటి విడుదలకు సంబంధించి షెడ్యూల్ విడుదల, విత్తనాలు, ఎరువుల లభ్యతపై వ్యవసాయ, ఇరిగేషన్ శాఖల ఉన్నతాధికారులతో మంత్రులు సమావేశమై చర్చించారు. ఇప్పటికే కాలువల్లో తూడు, గుర్రపుడెక్క, పూడిక వంటి అత్యవసర పనులు చేపట్టడానికి రూ.397 కోట్లతో పనులు జరుగుతున్నాయని, ఈ పనులు మే చివరి నాటికి పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. జూన్ ఒకటో తేదీకి కాలువలకు నీటిని విడుదల చేస్తున్నందున, రైతులు సాగుకు సిద్ధంగా ఉండాలని అందుకు తగ్గట్లుగా అధికా రులు, రైతులు సిద్ధంగా ఉండాలని సూచించారు.

# ఖైదీల సత్ప్రవర్తనకే జైళ్లు

(మొదటిపేజీ తరువాయి)

వేరే చోట నిర్మించాలా అన్నది రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు. రాష్ట్రంలో సంచలనమైన కేసులను త్వరితగతిన విచారించేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు పనిచేస్తున్నా యన్నారు. అవసరమైతే మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. జైళ్ల శాఖలో ప్రక్షాళన చేపడుతున్నామని, జాబ్ కేలెండర్ ద్వారా పోలీసు, ఫైర్, జైళ్ల శాఖలో ఖాళీలను భర్తీ చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఫైర్ శాఖకు ఒక్క పైసా కూడా ఇవ్వలేదని, టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చాక ఫైర్ సామగ్రి కోసం రూ.275 కోట్లు ఖర్చు చేశామన్నారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్నారు. శ్రీకాళహస్తిలో రూ.2.75 కోట్లతో నిర్మించిన రెండో పట్టణ పోలీసు స్టేషన్ భవనాన్ని, డిఎస్‌పి కార్యాలయాన్ని ప్రారంభించారు. పోలీసు కుటుంబాల్లో మెరిట్ సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్‌పి సుబ్బరాయుడు పాల్గొన్నారు.

# ఇక కార్డులతో యూరియా

(మొదటిపేజీ తరువాయి)

పత్రాల ప్రాతిపదికగా కార్డులు జారీ చేస్తారు. అమరావతిలోని సచివాలయంలో వ్యవసాయశాఖ అధికారులతో సోమవారం నిర్వహించిన వర్చువల్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు వ్యవసాయశాఖ పూర్తి సన్నద్ధంగా ఉందన్నారు. ఎల్‌నినో పరిస్థితుల ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విత్తనాలు, ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. యూరియా సరఫరా విషయంలో ఎలాంటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎరువుల దుర్వినియోగం, అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే సంబంధిత డీలర్లపై తక్షణ చర్యలు తప్పవన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులకు సచివాలయ సిబ్బంది ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు.

గ్రామ స్థాయిలో సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. అవకాశం ఉన్న మేరకు ప్రత్యక్ష విత్తన సాగును ప్రోత్సహించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రైవేట్ షాపుల వద్ద యూరియా కోసం గందరగోళ పరిస్థితులు ఏర్పడకూడదని, రైతులకు అవసరమైన మేరకు సరఫరా సక్రమంగా జరగాలని స్పష్టం చేశారు. ప్రపంచ పరిస్థితుల కారణంగా యూరియా దిగుమతుల్లో కొంత ఇబ్బంది వచ్చే అవకాశం ఉన్నందున, అవసరమైన పరిమాణాన్ని ముందుగానే కేంద్రంతో సమన్వయం చేసుకుని తెప్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులను సంప్రదాయ వ్యవసాయం నుంచి సుస్థిర, సహజ వ్యవసాయం వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తుందని పేర్కొన్నారు.నానో యూరియా, మిశ్రమ పంటలు, అంతర పంటల సాగును విస్తృతంగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి రాజశేఖర్, డైరెక్టర్ మంజీర్ జిలానీ సమూన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇరిగేషన్ క్యాలెండర్‌లోకి మరో 11 ప్రాజెక్టులు..

(మొదటిపేజీ తరువాయి)

మరో 11 ప్రాజెక్టులకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ 36 ప్రాజెక్టుల పనులను క్యాలెండర్ ప్రకారం పూర్తి చేయాలని, భూసేకరణ, నిధుల కొరత లేకుండా చూడాలని ఆర్థిక శాఖ అధికారులకు సూచించారు.

**పోలవరం, ఇతర ప్రాజెక్టులపై సీఎం ఆదేశాలు**

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిపై ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తానని సీఎం స్పష్టం చేశారు. ఎర్త్ కమ్ రాక్ ఫిల్ డ్యామ్ పనులను 2027 మార్చి 31 నాటికి, నిర్వాసితుల తరలింపును 2027 ఏప్రిల్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. పోలవరం స్పిల్ వే వద్ద పర్యాటక ఆకర్షణగా ఐకానిక్ బ్రిడ్జి నిర్మించాలని సూచించారు. అలాగే వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ఈ ఏడాది జూలై నాటికి పూర్తి చేయాలని, హంద్రీ–నీవా కాలువ ద్వారా ఈ ఏడాదే నీరు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖరీఫ్ సీజన్ ఆలస్యం కాకుండా కాల్వలకు నీటిని విడుదల చేయాలని, జలధార–జలహారతి కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో నిర్వీర్యమైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంలను పునరుద్ధరించి రైతులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**ఇరిగేషన్ క్యాలెండర్ వివరాలు..**

1. కాటన్ బ్యారేజ్ గేట్స్ (ఫౌండేషన్) -- జూన్ 2026
2. పోలవరం ఎడమ ప్రధాన కాలువ -- జూలై 2026
3. గుంటూరు ఛానల్ ఆధునీకరణ (ఫౌండేషన్) -- జూలై 2026
4. వెలిగొండ ఫేజ్ -- 1 -- ఆగస్టు 2026
5. తుంగభద్ర కొత్త గేట్లు -- జూన్ / జూలై 2026
6. హంద్రీ నీవా బ్రాంచ్ (ఫౌండేషన్) -- ఆగస్టు 2026
7. గాలేరు నగరి (ఫౌండేషన్) -- ఆగస్టు 2026
8. నేరడి బ్యారేజ్ (ఫౌండేషన్) -- నవంబర్ 2026
9. మద్దువలస ఫేజ్–2 -- జనవరి 2027
10. హీర మండలం ఎత్తిపోతల పథకం -- ఏప్రిల్ 2027
11. నాగావళి -- చంపావతి నదుల లింక్- జూన్ 2027
12. పోలవరం ప్రాజెక్ట్ -- జూన్ 2027
13. బుడమేరు ఫ్లడ్ ప్రొటెక్షన్ (అండర్ టన్నెల్, డ్రైనేజ్ ఛానల్, కొల్లేరు వరకు) -- జూన్ 2027
14. ముక్త్యాల ఎత్తిపోతల పథకం -- జూన్ 2027
15. వంశధార ఫేజ్–2 స్టేజ్–2 (హీర మండలం బ్యారేజ్) -- జూలై 2027
16. చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 1 -- జూన్ / జూలై 2027
17. హంద్రీ–నీవా ఫేజ్–2(నీవా బ్రాంచ్ కెనాల్ వరకు) -- అక్టోబర్ 2026
18. తోటపల్లి డిస్ట్రిబ్యూటరీ -- జూలై 2027
19. నీవా బ్రాంచ్ కెనాల్ (మూలపల్లి వరకు) -- జనవరి 2027
20. మూలపల్లి లిఫ్ట్ -- డిసెంబర్ 2027
21. మడకశిర బ్రాంచ్ కెనాల్ వైడెనింగ్ -- డిసెంబర్ 2027
22. ఝంఝావతి రిజర్వాయర్ -- డిసెంబర్ 2027
23. వేదవతి ఎత్తిపోతల పథకం -- జూన్ 2028
24. భైరవాని తిప్ప -- జూన్ 2028
25. అప్పర్ పెన్నార్ ప్రాజెక్ట్ -- జూన్ 2028
26. జీఎన్ఎస్ఎస్ కెనాల్(కడప వరకు) -- జూన్ 2028
27. సోమశిల–స్వర్ణముఖి లింక్ -- జూన్ 2028
28. శ్రీశైలం రైట్ మెయిన్ కెనాల్ వైడనింగ్ -- డిసెంబర్ 2028
29. తారక రామతీర్థ సాగర్ -- డిసెంబర్ 2027
30. మహేంద్ర తనయ -- జూలై 2027
31. గజపతినగరం బ్రాంచ్ కెనాల్ -- జూలై 2027
32. గాలేరు–నగరి(కడప, కోడూరు వరకు) -- డిసెంబర్ 2028
33. కోడూరు–బాలాజీ సాగర్ -- డిసెంబర్ 2028
34. గోదావరి డెల్టా మోడ్రనైజేషన్ -- జూన్ 2028
35. పెన్నా–సర్వేపల్లి -- డిసెంబర్ 2026
36. వరికిపూడిసెల -- డిసెంబర్ 2028

# అగ్నిజ్వాలల మధ్య భక్తుల విశ్వాసానికి నిలువెత్తు నిదర్శనం ముత్తుమారమ్మ అగ్నిగుండ ప్రవేశం

(మొదటిపేజీ తరువాయి)

అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

**భక్తుల హర్షధ్వానాల మధ్య ముత్తుమారెమ్మ అగ్నిగుండ ప్రవేశం...**



శ్రీ ప్రసన్న తిరుపతి గంగమాంబ జాతరలో భాగంగా సో మవారం రాత్రి శ్రీ ప్రసన్న ముత్తుమారెమ్మ అమ్మవారు అ గ్నిగుండ ప్రవేశం చేయగా... పెద్దబావి వద్ద ప్రత్యేక పూ జలు నిర్వహించి, ఆలయంలో ముత్తు మారెమ్మ అమ్మవారి కండ్లు తెరతొలగించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అనం తరం ఆలయ సమీ పంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశం ప్రాంతానికి అమ్మవారిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. అగ్నిగుండా నికి సాంప్రదాయ పూజలు చేసి మొదట పచ్చిగెరిగ, అమ్మవారి ఆయుధాలతో భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేస్తారు. అనంతరం ముత్తు మరియమ్మ అమ్మవా రిని భక్తులు పూజారులు అగ్నిగుండ ప్రవేశం చేయించా రు. అగ్నిగుండ ప్రవేశ సమయంలో భక్తులు గోవింద నా మస్మరణతో భక్తిశ్రద్ధలతో కాపాడమ్మా అంటూ ఒక్కసా రిగా అమ్మవారిని మొక్కుకున్నారు. అగ్నిగుండ ప్రవేశం అ నంతరం అమ్మవారిని పుష్పపల్లకీలను అర్ధరాత్రి వరకు కుప్పం పురవీధుల్లో ఊరేగించారు. అమ్మవారి పుష్పపల్లకీ కి చూడడానికి ప్రజలు పెద్ద ఎత్తున చేరుకున్నారు. భక్తు లు ప్రత్యేక పూజలు చేశారు.

**ముత్తు మారమ్మ అగ్నిగుండ ప్రవేశాన్ని తిలకించేందుకు పోటెత్తిన భక్తుల సందోహం...**

ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడులోని పలు ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో భక్తు లు తరలివచ్చి, శ్రీ ప్రసన్న తి రుపతి గంగమ్మ జాతర సంద ర్భంగా నిర్వహించిన శ్రీ ప్ర సన్న ముత్తు మారెమ్మ అగ్ని గుండ ప్రవేశాన్ని భక్తిశ్రద్ధల తో తిలకించారు. సంప్రదా య ఆచారాల నడుమ జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించు కు న్నారు. అగ్నిగుండంలో భక్తులు నడిచే వేళ "అమ్మ కాపాడ మ్మా" నినాదాలతో ప్రాంగ ణం మార్మోగింది. భక్తుల రద్దీ దృష్ట్యా పోలీసులు, నిర్వాహకు లు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. స్థానిక ప్రజలు, మహిళలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని జాతరను ఆధ్యా త్మిక వాతావరణంలో జరుపుకున్నారు.

**పోలీసు బందోబస్తు నడుమ గంగజాతర...**

జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పోలీసు బందోబస్తు నడుమ గంగ జాతర నిర్వ హించారు. కుప్పం గ్రామదేవత శ్రీ ప్రసన్న తిరుపతి గం గమ్మ జాతరకు భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు డిఎ స్పి పార్థసారథి తెలిపారు. అమ్మవారి జాతర సందర్భంగా సుమారు 350 మంది సివిల్ ఫోర్స్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జర గకుండా చర్ల చేపట్టినట్లు తెలిపారు. ఏవైనా చిన్నపాటి గొ డవ జరిగిన ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు.

**గంగమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్...**

శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతర సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమ్మవారిని దర్శించుకునేందుకు ఈనెల 20న కుప్పం రానున్న నేప థ్యంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, చిత్తూరు జిల్లా ఎస్పీ తుషా ర్ డూడి శ్రీ ప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయాన్ని సంద ర్శించి జాతర ఏర్పాట్లను, సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంతంగా జాతర జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు.











# రాబోయే రెండేళ్లలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీరు

(మొదటిపేజీ తరువాయి)

విద్యార్థికి ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన విద్యాభి వృద్ధితోనే సాధ్యమన్నారు. పి4 విధానం ద్వారా పేదలకు అండగా ఉంటానని చెప్పారు.

నగరపాలక సంస్థ పరిధిలో ఆరు నుంచి పదవ తరగతి చదువుతున్న మొత్తం 8,400 మంది విద్యార్థులలో 7,000 మంది విద్యార్థులకు తన సొంత నిధులతో త్వరలోనే ఉచితంగా 'హీరో' సైకిళ్లను పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. నగరంలోని మూలాపేట, ఆర్ఎస్ఆర్ స్కూల్స్ వంటి ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దే బాధ్యతలను తన కుమార్తె శరణి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అనంతరం 14వ డివిజన్ ఎసి నగర్ మల్లెల సంజీవయ్య స్కూల్‌లో నిర్మించిన అదనపు తరగతి గదులను ప్రారంభించారు. పాఠశాలల అభివృద్ధికి సహకరించిన ప్రతి దాతకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. పదోతరగతిలో 580 మార్కులు సాధించిన మల్లెల సంజీవయ్య స్కూల్ విద్యార్థినులను మంత్రి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ మోహన్,అడిషనల్ కమీషనర్ హిమబిందు, మేయర్ సుజాతా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

మిషన్ టు ఇండియా పేరుతో సోమవారం నాడిక్కడ నిర్వహించిన సదస్సుకు మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ స్మాల్ మాడ్యులర్ రియాక్టర్లు, తదుపరితరం రియాక్టర్ సిస్టమ్స్ వంటి ఆధునిక న్యూక్లియర్ సాంకేతికతలు, మాడ్యులర్ తయారీ, సప్లయ్ చైన్ పంపిణీ, స్కేలబుల్ వినియోగం నమూనాలకి విస్తృత అవకాశాలు ఉన్నాయన్నారు. దేశంలో ఇంజనీరింగ్ ప్రతిభ, తయారీరంగంలో విస్తృతి, ఖర్చు విషయంలో పోటీతత్వం ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు పారిశ్రామిక ఇన్‌ఫ్రా, పోర్ట్స్, లాజిస్టిక్స్ కనెక్టివిటీ, అమలు సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు.

**ఆంధ్రప్రదేశ్ లో సహజసిద్ధ ప్రయోజనాలు**

"ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక అదనపు ప్రయోజనాలు ఉన్నాయి. సువిశాలమైన తీరప్రాంతం, శక్తివంతమైన పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, విస్తృతమైన పారిశ్రామిక కారిడార్లు, ప్రతిష్టాత్మకమైన పవర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉంది. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమలు చేస్తున్నాం. పారిశ్రామికీకరణలో వేగం, అమలు అత్యంత ముఖ్యం. ఇందులో న్యూక్లియర్ ఎకోసిస్టమ్ ప్రముఖ పాత్ర వహించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ANDHRANADU
TELUGU DAILY
మంగళవారం
19.05.2026
తిరుపతి – చిత్తూరు
అన్నమయ్య– అనంతపురం
ఆంధ్రనాడు

# అమ్మవారిని సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి



**తిరుపతి రూరల్ – ఆంధ్రనాడు, మే 17:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద జస్టిస్ శేఖర్ కి ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, సూపరింటెండెంట్ సురేష్, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

# అరసం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) 83 వ వార్షికోత్సవం సందర్భంగా 20 వ రాష్ట్ర సభలు స్థానిక బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్య భవనంలో ఈ నెల 23, 24 తేదీలలో నిర్వహించనున్నట్లు అరసం సభలు ఆహ్వాన సంఘం అధ్యక్షుడు సాకం నాగరాజ తెలిపారు. ఈ సందర్భంగా అరసం సభలకు సంబంధించిన కరపత్రాలు ఆహ్వాన పత్రికలను బైరాగిపట్టెడలోని ఎస్టీయూ భవన్ గ్రంథాలంలో ఆదివారం ఉదయం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులు ఎన్. విశ్వనాథ రెడ్డి తిరుపతి, చిత్తూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యువశ్రీ మురళి, గంటా మోహన్, నెమిలేటి కిట్టన్న, రచయితలు రాఘవ శర్మ, విశాలాంధ్ర పబ్లికేషన్స్ పుట్టా హరినాథ రెడ్డి, సత్యాల బాదుల్లా, డా.ప్రసాద్, పురుషోత్తం నాయుడు, మదన్ మోహన్ రెడ్డి, యువరాజు, దేవరాజులు రెడ్డి, చంద్ర, మునిశేఖర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా ఇన్చార్జ్ మంత్రికి స్వాగతం



**రేణిగుంట – ఆంధ్రనాడు, మే 18:** జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ కి సాదర స్వాగతం పలికారు. సోమవారం ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న జిల్లా ఇంచార్జి మంత్రి రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్స్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ రేణిగుంట విమానాశ్రయం చేరుకోవడంతో అధికారులు అనధికారులు స్వాగతం పలికారు. అనంతరం మంత్రి శ్రీకాళహస్తి తిరుపతి లో జరిగే కార్యక్రమాలకు బయలుదేరి వెళ్లారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# క్రికెట్ పోటీలో పోలీస్ జట్టు ఘన విజయం



**రేణిగుంట – ఆంధ్రనాడు, మే 18 :** రేణిగుంట మండలం జీవాగ్రం మైదానంలో జరిగిన క్రికెట్ పోటీల్లో పోలీస్ జట్టు ఘనవిజయం సాధించింది.జర్నలిస్టు పోలీసుల జట్ల మధ్య క్రికెట్ పెల్లి మ్యాచ్ నిర్వహించారు. దీంతో పోలీస్ జట్టు క్రీడాకారులు తమ ప్రతిభను చూపించి ఘన విజయం సాధించారు. రేణిగుంట సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీనివాస రావు సమక్షంలో ఛాంపియన్ కెప్టెన్ రేణిగుంట సీఐ జయచంద్ర, స్పీడ్ బౌలింగ్ వేసి జర్నలిస్ట్ టీమ్ ను బెంబేలెత్తించిన ఏర్పేడు సిఐ శ్రీకాంత్ రెడ్డి, పోలీస్ టీం ను మానిటరింగ్ చేస్తూ గెలుపులో కీలకపాత్ర వహించినగాజులమండ్యం సిఐ మంజునాథరెడ్డి, బౌలింగ్, బ్యాటింగ్లో అదరగొట్టిన రేణిగుంట ఎస్సై ధర్మారెడ్డి, గాజుల మండ్యం ఎస్సై హరీష లను డీఎస్పీ శ్రీనివాస రావు అభినందించారు. విలేకరులతో ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ ఆడడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. అనంతరం పోలీస్ జట్టుకు షీల్డ్, రెండు జట్ల క్రీడాకారులకు జ్ఞాపికలు అందజేశారు.

## నా పట్టా భూమిని నిషేధిత జాబితాల నుండి తొలగించి న్యాయం చేయండి : రైతు అమర్నాథరెడ్డి



**రామచంద్రాపురం – ఆంధ్రనాడు, మే 18:** తనకు తండ్రి నుంచి గిఫ్ట్ డిడ్ ద్వారా సంక్రమించిన భూమిని నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించి తనకు న్యాయం చేయాలని ఓ రైతు తాశీల్దారు మధుసూదన్ రావుకు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో వినతి పత్రం అందించారు. వివరాలకెళితే ఇలా ఉన్నాయి. రామచంద్రాపురం మండలంలోని సి రామాపురంలో నివసించు పి అమర్నాధ రెడ్డికి అదే గ్రామ లెక్క ధాఖల సర్వేనెంబర్ 83/2లోని 0. 53 సెంట్ల పట్టా భూమిని తన తండ్రి పి చంద్రశేఖర్ రెడ్డి దాన సెటిల్మెంట్గా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చారు. రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టు కూడా సదరు పట్టా భూమిని 22 ఏ నుండి తొలగించి పట్టాదారు పేరున ఆన్లైన్లో నమోదు చేయాలని తీర్పు ఇచ్చినట్లు తీర్పు కాపీని కూడా అందజేశారు. దీనిపై తాశీల్దార్ మధుసూదన్ రావు స్పందిస్తూ రికార్డులు పరిశీలించి హైకోర్టు తీర్పు మేరకు సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు. సోమవారం జరిగిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో ఆరు రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదులు అందాయని తాశీల్దారు తెలిపారు. అనంతరం అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఫిర్యాదుల సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సిబ్బంది, రికార్డులు, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. అనుపల్లెలో ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనలు కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల పరిష్కారం కోసం బుధవారం రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక టీం ఏర్పాటు చేశామని, ఆ టీం అధికారులు అనుపల్లి గ్రామ సచివాలయంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం వరకు అందుబాటులో ఉంటారని, ఫిర్యాదుదారులు తమ వద్ద ఉన్న భూ రికార్డులను రెవెన్యూ టీంకు అందజేయాలన్నారు. గురువారం మూడవ రోజు నిర్వహించే ఒక నెల ఒక గ్రామం నాలుగు సందర్శనల కార్య క్రమంలో సమస్యలకు పరిష్కార నివేదికలు అందజేస్తామని ఆయన తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఎంపీడీవో పులిరాం సింగ్, డిప్యూటీ తహశీల్దార్ అన్వర్ భాష, ఎంఈవో లు మార్కండేయ నాయుడు, జయవేలు, ట్రాన్స్కో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి గిరి, ఐసిడి ఎస్ సూపర్వైజర్లు మనీల, రేవతి, డిప్యూటీ ఎంపీడీవో (ఎస్ జి ఎస్ డబ్ల్యూ) తేజవతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పవన్ రాజు, వివిధ శాఖల అధికారులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# నాగలాపురం కానిస్టేబుల్ భూపతి కుమార్తె పూజకు అవార్డు



**నాగలాపురం – ఆంధ్రనాడు, మే 18:** తిరుపతి జిల్లాలో పోలీసు శాఖలో పనిచేస్తున్న సిబ్బంది పిల్లల్లో విద్యలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఘనంగా సత్కరించి, పదవ తరగతిలో 570 మార్కులకు పైగా, ఇంటర్మీడియట్లో 97 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన పోలీసుల పిల్లలకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రంతో పాటు రూ. 10 వేలు నగదు బహుమతిని కూడా అందించారు. నాగలాపురం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ భూపతి కుమార్తె పూజ పదవ తరగతిలో 572 మార్కులు సాధించి ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ విద్యార్థికి హోం మంత్రి వంగలపూడి. అనిత చేతుల మీదుగా కుటుంబ సభ్యులు, జిల్లా ఉన్నత అధికారులు తో కలసి అవార్డు ప్రదానం చేయడంతో కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బందిలో ఆనందాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

# సబ్సిడీల సద్వినియోగంతో రైతుకు లాభం...




**కుప్పం – ఆంధ్రనాడు, మే 18:** సబ్సిడీల సద్వినియోగంతో రైతుకు లాభం గ్రామీణ వ్యవసాయ రంగంలో ప్రభుత్వ సబ్సిడీలు రైతులకు వరంగా మారుతున్నాయి. విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ యంత్రాలు, డ్రిప్ సాగు వంటి పథకాలపై ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలను సద్వినియోగం చేసుకుంటూ పలువురు రైతులు మంచి దిగుబడులు సాధిస్తున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం అన్నారు. సోమవారం స్థానిక కడా కార్యాలయంలో కుప్పం నియోజకవర్గంలోని నాలుగు మండలాల రైతు సంఘా లకు, ఫార్మమిత్ర అకౌంటెంట్లకు, రైతులకు అందిస్తున్న సబ్సిడీపై మార్కెట్ కమిటీ చైర్మన్ జిఎం రాజు అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు అన్ని రకాల సబ్సిడీలు అందిస్తున్నారని ప్రతి రైతు సబ్సిడీని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రత్యేకంగా చిన్న, సన్నకారు రైతులు ఈ అవకాశాలను వినియోగించుకొని సాగు ఖర్చులను తగ్గించుకోవాలని కోరారు. డ్రిప్ మరియు స్ప్రింక్లర్ విధానాల ద్వారా నీటి వినియోగం తగ్గడంతో పాటు పంట ఉత్పత్తి పెరుగుతోందని రైతులకు తెలియజేశారు. అలాగే ట్రాక్టర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటావేటర్లు వంటి వ్యవసాయ పరికరాలను సబ్సిడీపై పొందడం వల్ల కార్మిక ఖర్చులు కూడా తగ్గుతాయి అన్నారు. రైతులు సబ్సిడీలను సక్రమంగా ఉపయోగించుకుంటే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని వివరించారు. కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ ప్రేమాకుమార్, టిడిపి మండల అధ్యక్షులు రాజగోపాల్, స్టేట్ డైరెక్టర్ శరవణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# నాగలాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ దామోదరం జాన్సన్కి సన్మానం

**నాగలాపురం – ఆంధ్రనాడు, మే 18:** నాగలాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ దామోదరం జాన్సన్ ని ఇంటిగ్రేటెడ్ యూత్ డెవలప్మెంట్ సంస్థ సభ్యులు, చెన్నై ప్రొఫెసర్ దానంజేయన్, యం.ఎస్.రవి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ జాన్సన్ భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని, ప్రజా సేవలో మరింత రాణించాలని ఇంటిగ్రేటెడ్ యూత్ డెవలప్మెంట్ సభ్యులు మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ డెవలప్మెంట్ సభ్యులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, స్థానికలు పాల్గొన్నారు.

# అంతా గోప్యం... ఏపీవో నిర్వాహకం




**సత్యవేడు – ఆంధ్రనాడు, మే 18:** సత్యవేడు ఉపాధి హామీ పథకంలో ఇది సంగతి జిల్లా ఉన్నతాధికారి నుంచి వచ్చిన ఆదేశాలను గుట్టు చప్పుడు కాకుండా దాచి... సస్పెన్షన్ గురైన ఓ మహిళకు తిరిగి ఉద్యోగ బాధ్యతలు అప్పగించిన వైనం సత్యవేడు మండలంలో వెలుగు చూసిం ది. మండల పరిధిలోని ఉపాధి హామీ పథకం ఏపీవో ని ర్వాహకం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. మండ ల పరిధిలోని అంబాకం పంచాయతీ ఉపాధి హామీ పథ కం ఫీల్డ్ అసిస్టెంట్ అరుణ తన విధి నిర్వహణలో అనేక అక్రమాలకు తరదీశారు. బినామీ మస్టర్లు, ఏకంగా ప్రత్యే క ప్రతిభావంతులకు మాస్టర్లు వేసి ఉపాధి చూపించింది. ఈ విషయం ఉపాధి హామీ తనిఖీల్లో వెలుగు చూసింది. మండల గ్రామ సభలో అందరూ విస్మయం చెందారు. ఇ దెక్కడి అన్యాయం.. తప్పు జరిగింది.. సుమారు 45000 రికార్డులు ఆధారంగా మింగేశారు. తనిఖీల తంతులో ఈ వ్యవహారం బయటపడింది. సాక్షాత్తు ఉపాధి హామీ పథకం పీడీ శ్రీనివాస్ ప్రసాద్ వివరాలు ఆరాధిస్తే తనిఖీ బహిరంగ సభలో ఫీల్డ్ అసిస్టెంట్ అరుణను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించి ఆదేశాలు కూడా జరిగింది. మార్చి నెల 16 ఆదేశాలు ఇవ్వగా విని వెంటనే జిల్లా అధికారుల నుంచి కూడా సస్పెన్షన్ ఆర్డర్ వచ్చాయి. అయితే ఈ ఆదేశాలను తుంగలోకి తొక్కి.. జిల్లా అధికారులను కూడా లెక్కచేయకుండా మళ్లీ అరుణకు విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించడం జరిగింది. జిల్లా అధికారులు ఇచ్చిన ఆదేశాలనే... ఇక్కడ ఏపీఓ పట్టించుకోలేదు అంటే ఆయన పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ప్రతి పనిలోనూ అక్రమాల జరుగుతున్న ఈయన ఏమాత్రం తనిఖీలకు వెళ్ళరు.. అంతా కార్యాలయంలోనే జరుగుతున్నాయి. జిల్లా ఉన్నతాధికారులు ఇక్కడ ఏపీవో వ్యవహారంపై సమగ్ర దృష్టి పెట్టి ఈయన గారి వ్యక్తిగత విషయాలు వెలికితీస్తే మరిన్ని నిజాలు బయటకు వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**పెద్దపంజాణి, ఆంధ్రనాడు, మే 18:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బట్టందొడ్డి సమీపంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే.. బట్టందొడ్డి గ్రామ సమీపంలోని వ్యవసాయ బావి వద్ద చెడువాసన రావడంతో అనుమానంతో స్థానికులు చూడగా అందులో మృతదేహం కలవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించగా మృతుడు ఒరిస్సాకు చెందిన ప్రశాంత్ పగడి (25) గుర్తించారు. ఇతను రామాపురం వద్ద గల ఫ్యాక్టరీలో దిన కూలిగా పనిచేస్తున్నాడని అయితే ఈనెల 2వ తేదీ తను స్వగ్రామానికి వెళ్లాలని నగదు తీసుకున్నట్లు తెలిపారు. ఇతనికి మద్యం అలవాటు ఉండడంతో మద్యం తాగి ప్రమాదవశాత్తు బావిలో పడిపోయాడా లేదా ఇంకేమైనా కారణాల అని తెలియాల్సి ఉంది. ఎస్ఐ మారెప్ప కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# అగ్ని ప్రమాదం జాగ్రత్తలపై అవగాహన



**పెద్దపంజాణి, ఆంధ్రనాడు, మే 18 :** అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే విషయంపై సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోఅగ్నిమాపక అధికారి మురుగన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో అగ్ని ప్రమాదం సంభవిస్తే రోగులను ఏ విధంగా కాపాడాలనే విషయంపై ఎల్ ఎఫ్ రెడ్డప్ప రెడ్డి, ఫైర్ మాన్ యోగానంద ప్రయోగాత్మకంగా సిబ్బందికి, అక్కడున్న రోగులకు అవగాహన కల్పించారు. అలాగే ప్రమాదం వాటిలినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సిబ్బందికి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మురళి సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో కుండపోతూ వర్షం.. హర్షంతో మండల రైతన్నలు



**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, మే 18:** మండలంలో గత రెండు రోజులుగా వర్షశీ పడుతున్నది. ఆదివారం రాత్రి కురిసిన వర్ష ప్రభావం వల్ల రైతన్నలు సాగు చేసిన టమోటా, చిక్కుడు, బీన్స్ వంటి పంటలు నేల వాలయి. ఆదివారం మండలంలో నమోదైన వర్షపాతం చూస్తే 12.5 గా పడినట్టు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది తెలిపారు. అంతకన్నా భిన్నంగా సోమవారం నమోదు కాబడిందని తెలిపారు.

# క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం



**శ్రీకాళహస్తి – ఆంధ్రనాడు, మే 18 :** క్రీడల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా తెలిపారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్.వి.ఏ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించిన జె.బి.ఎస్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది . ఈ టోర్నమెంట్‌లో ఎస్.సి.సి క్రికెట్ క్లబ్ వర్మ మురళి టీమ్ అద్భుత ప్రదర్శన కనబరిచి విజేతలుగా నిలిచింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జనరల్ సెక్రటరీ షేక్ కరీముల్లా హాజరై విజేతలకు కప్ అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత చెడు అలవాట్లు, చెడు మార్గాల వైపు వెళ్లకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలో క్రమశిక్షణ, ఐకమత్యం, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయని అన్నారు. యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదగడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే గ్రామీణ స్థాయిలో ప్రతిభ కలిగిన యువ ఆటగాళ్లను ప్రోత్సహించేందుకు నిర్వాహకులు మురళి నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా పోటీలు నిర్వహించి యువతకు అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా రన్నర్స్‌గా నిలిచిన పోలీస్ లెవెన్స్‌కు హెడ్ మాస్టర్ హరి కప్‌ను అందజేశారు.

# బీఎస్ జయకుమార్ గౌడ్ లేని లోటు జీర్ణించుకోలేం

**- కుటుంబీకులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా కల్పించిన ఎమ్మెల్యే**

**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, మే 18:** తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు, బైరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ బీఎస్ జయకుమార్ గౌడ్ ఆదివారం అర్ధ రాత్రి గుండె పోటుతో మరణించడం జరిగింది. మరణ వార్త విన్న ప్రజలు ఒక్కసారిగా షాక్ కు గురైనారని చెప్పవచ్చు. ఎందుకంటే గడిచిన ముందు రోజు బైరెడ్డిపల్లి గ్రామశీలో జరిగిన సల్లా పురెమ్మ జాతరలో కుటుంభ సమేతంగా ఉల్లాసంగా,ఆనందంతో పాల్గొని,అమ్మవారి ఆశీసులు పొందారు. అదేవిధంగా అమ్మవారి సేవకు విరాళం కూడా అందించారు. సేవలో పాల్గొన్న ఫొటోలో సోషియల్ మీడియాలో బహిర్గతం కావడాన్ని చూసి మరుసటి రోజు ఇలా జరగడం బాధాకరమన్నారు. మరణ వార్త విన్న ప్రజలు,కుటుంభ సభ్యులు తెలుగుదేశం,వైకాపా పార్టీ నాయకులు,కార్యకర్తల మనుషుల్ని కలిచి వేసింది. ఆయన భౌతిక కాయాన్ని







చూడటానికి బైరెడ్డిపల్లి మండలంలో గ్రామాలే కదిలొచ్చి అతని భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అతని వల్ల మేలు పొందిన కుటుంబాలు గుర్తు తెచ్చుకొని మరీ కన్నీటీ పర్యంతం అయినారు.

**అతని దహన క్రియలకు వెన్నట్టు ఉండి**

బైరెడ్డి కుటుంబీకులు సేవలు అందిస్తూ, వారి కుటుంబా నికి ధైర్యం చెబుతూ హోదార్చారు. జయకుమార్ గౌడు తెదేపా పార్టీ అభివృద్ధి కి కృషి చేసిన మేలు మరవలేమం టూ అతని మృతి బాధాకరమని పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులైన జయకుమార్ గౌడ్ ఆదివారం రాత్రి గుండెపోటుకు గురై మృతి చెందారు. దీంతో సోమవారం ఎమ్మెల్యే తన సతీమణి రేణుకా రెడ్డితో కలసి జయ కుమార్ గౌడ్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృ తుని కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శించి పార్టీ అం డగా ఉంటుందని భరోసా కల్పించారు. బైరెడ్డిపల్లి మండ ల రాజకీయాలల్లో జయకుమార్ గౌడ్ సేవలు మరువలేమని ఆయన లేని లోటు పూడ్చలేమని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడు, వైకాపా రాష్ట్ర నాయకులు మొగశాల కృష్ణమూర్తి, దయానంద గౌడు, ఎంపీపీ రెడ్డేప్ప వైకాపా మండల ఉపాధ్యక్షులు రామరాజురెడ్డి జయకుమార్ గౌడు భౌతిక కాయానికి నివాళులు అర్పించి, కుటుంభ సభ్యులకు ధైర్య సాహసాలు అందించారు. ఈ సంతాప కార్యక్రమంలో పలమనేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టిలతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు పలు అధికారులు డుమ్మా





**నాగలాపురం – ఆంధ్రనాడు, మే 18:** కూటమి ప్రభుత్వం ఆయా జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల యొక్క సమస్యలకు త క్షణమే పరిష్కా రం చూపేవిధం గా లక్ష్యంగా పె ట్టుకుంది, అ యితే మండ ల కేంద్రమైన నాగలాపురంలో ని ఎంపీడీవో కార్యాలయ స మావేశపు హా లులో ప్రతి సోమవారం జరిగే ఈ కార్యక్ర్మానికి పలు అధికారులు డుమ్మా కొడుతున్నారు. గత మూడు వారాలుగా ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్య క్రమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారు. తాజాగా సోమ వారం జరిగిన ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమా నికి మండల స్థాయి అధికారులు అందరూ హాజరు కావ లసి ఉండగా కేవలం 10 మంది అధికారులు మాత్రమే హాజరయ్యారు. దీంతో అర్జీదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాధారణంగా అధికారులకు ఇచ్చే అర్జీలకంటే సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్ర మంలో ఇచ్చే అర్జీలకు ప్రాధాన్యత ఎక్కువ. అయితే ప్రతి సోమ వారం కార్యక్రమం







జరిగినట్లుగా రిజిస్టర్‌లో మాత్రం అధికారుల సంతకాలతో ఉంటుం ది. కానీ ఇంత వరకు ఈ కార్యక్రమానికి ఒకరు, ఇద్దరు అర్జీ స్వీకరిం చిన దాఖలాలు లేవు.

అంటే ఈ కార్యక్రమం ఈ మండ లంలో ఏ విధంగా జరుగుతుందో జిల్లా అధికారులు ప ర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని అర్జీదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై జిల్లా ఉన్నత స్థాయి అధికా రులు స్పందించి ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రతి సోమవారం జరిగే కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వ హించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

# సాంకేతిక పరిజ్ఞానంతో కేసుల పరిష్కారం వేగవంతం

**- భక్తులు, మహిళల రక్షణకు ప్రత్యేక చర్యలు**
**- హోంమంత్రి వంగలపూడి అనిత**



**శ్రీకాళహస్తి – ఆంధ్రనాడు, మే 18 :** ఈజీ ఆఫ్ డూయింగ్ గవర్నన్స్ లో పేద ప్రజలకు పోలీస్ సేవలు మరింత సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు . శ్రీకాళహస్తి పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ నూతన భవనాన్ని సోమవారం రాష్ట్ర హోం శాఖ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, స్థానిక ఎంఎల్ ఏ బొజ్జల సుధీర్ రెడ్డితో కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం మంత్రి మాట్లాడతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, ప్రజలకు జవాబుదారీతనం ఉండేలా రూ.2.75 కోట్ల వ్యయంతో శ్రీకాళహస్తి 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రజలకు అందించే సేవల పై పోలీస్ శాఖ స్పష్టతతో పని చేస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ గవర్నెన్స్ లో భాగంగా పేద ప్రజలకు పోలీస్ సేవలు మరింత సులభతరం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను తక్షణమే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటిని పరిష్కరించే తీరును ఉన్నతాధికారులు నిరంతరం పర్యవేక్షించే విధానాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. బైక్ చోరీ జరిగినా, ఇతర కేసులు నమోదైనా వాటి పురోగతిని జిల్లా ఎస్పీతో పాటు హోం శాఖ ఒకే డిజిటల్ డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిశీలించే విధంగా సాంకేతికతను వినియోగిస్తున్నామని వెల్లడించారు. సమస్యల పరిష్కారంలో ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్ జిల్లాలోనే ది బెస్ట్ పోలీస్ స్టేషన్‌గా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ భవన నిర్మాణంలో కృషి చేసిన జిల్లా ఎస్పీకి ప్రత్యేక అభినందనలు తెలిపారు. శ్రీకాళహస్తి ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమని, ప్రతి రోజు వేలాది మంది భక్తులు దర్శనార్థం వస్తున్న నేపథ్యంలో వారి భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు కల్పించడమే కాకుండా, భద్రతా చర్యలను మరింత బలోపేతం చేస్తున్నట్లు వివరించారు. జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో పోలీస్ స్టేషన్లు అత్యాధునిక రూపాన్ని సంతరించుకుంటున్నాయని, దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి దూరదృష్టి ప్రధాన కారణమని అన్నారు. పోలీస్ స్టేషన్లు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తూ, పారదర్శక పాలనకు కేంద్రాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, టి టి డి బోర్డు మెంబర్ పనబాక లక్ష్మీ, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్, హస్త కళల ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, అడిషనల్ ఎస్పీలు రవి మనోహరచారి, శ్రీనివాస్ రావు, శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సత్యవేడులో ఇ.ఎస్.ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయండి



**సత్యవేడు – ఆంధ్రనాడు, మే 18:** సత్యవేడు మండలంలో శ్రీసిటీ ఏర్పాటై 18 సంవత్సరాలు అయ్యింది. శ్రీ సిటీ ప్రాంతంలో సుమారు 200 పైగా కంపెనీలు ఉన్నాయని, వాటిలో 60 వేలకు పైగా కార్మికులు పనిచేస్తున్నారని, ఈ కార్మికులకు అందుబాటులో ఇ.ఎస్.ఐ హాస్పిటల్ లేకపోవడం చాలా విడ్డూరంగా ఉందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ఇ.ఎస్.ఐ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని కోరుతూ సత్యవేడు ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో సత్యవేడు మండలం మాజీ ఎంపీటీసీ బిజెపి సీనియర్ నాయకుడు బండారు మోహన్ బాబు స్థానిక తహసిల్దార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు.

# మహానాడు ప్రత్యక్ష ప్రసారం: ఎమ్మెల్యే కిషోర్ పిలుపు



**కలికిరి / పీలేరు – ఆంధ్రనాడు, మే18 :** నా దేశం నా బాధ్యత" అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాల మేరకు మహానాడు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త వీక్షించాలని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 27, 28 తేదీల్లో జరగాల్సిన మహానాడు కార్యక్రమం వాయిదా పడిన నేపథ్యంలో, పార్టీ ఆదేశాల మేరకు పీలేరు నియోజకవర్గంలోని 10 క్లస్టర్ల పరిధిలోని ప్రతి మండల పార్టీ కార్యాలయంలో డిజిటల్ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించాలని టీడీపీ శ్రేణులకు, నల్లారి అభిమానులకు, అనుబంధ సంఘాలకు సూచించారు. ఈ మేరకు సోమవారం నగిరిపల్లిలోని తన కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. రెండు రోజుల పాటు మండల కేంద్రాల్లో జరిగే "వీక్షణ" కార్యక్రమంలో తాను కూడా ప్రత్యక్షంగా పది క్లస్టర్లలో పాల్గొంటానని ఎమ్మెల్యే ప్రకటించారు. "పార్టీ ఎలుపును ప్రతి గడపకు తీసుకెళ్లాలి. పర్వవల్ గా జరిగే మహానాడు కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ శ్రేణులు ఇచ్చే సందేశాన్ని ప్రతి కార్యకర్త వినాలని ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్ ఇన్చార్జిలు, సింగల్ విండో అధ్యక్షులు, మార్కెట్ యార్డ్ చైర్మన్లు, మండల, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాలు నల్లారి అభిమానులు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున చేరుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కరణం విమలకు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జాతీయ పురస్కారం - 2026



**తిరుపతి – ఆంధ్రనాడు, మే18 :** భారతీ య తెలుగు రచయితల సమాఖ్య, యం. వి. కేశవరెడ్డి స్మారక ఫౌండేషన్ సంయుక్తం గా నిర్వహించిన కవి సమ్మేళనంలో స్థానిక చిత్తూరు యల్. జి.బి.టవర్స్ లో నిర్వహిం చిన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి సంస్మర ణ, జాతీయ కవి సమ్మేళనం కార్యక్రమంలో భాగంగా, రచయిత్రి, నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు కరణం విమల చేస్తున్న సాహితీ సేవల కు గాను ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జాతీయ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఆమె ద్వారా మరిన్ని సాహితీ కార్యక్రమాలు జరగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో యం. వి. శ్రీధర్ రెడ్డి, మర్రిపూడి దేవేందర్, జిల్లా జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, హరి నాయుడు, నారాయణ స్వామి, పెద్ద సంఖ్యలో కవులు, రచయితలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు సాహితీవేత్తలు అభినందించారు.

# మిట్స్ విద్యార్థులకు జిందాల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్‌లు



**కురబలకోట – ఆంధ్రనాడు, మే 18:** మదనపల్లి సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన ఎంసీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థుల్లో 42 మందికి సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ (బెంగళూరు) ఆధ్వర్యంలో స్కాలర్‌షిప్‌లు మంజూరైనట్లు వైస్ చాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఎంపికైన వారిలో 17 మందికి రూ.51 వేల చొప్పున, 25 మందికి రూ.33 వేల చొప్పున మొత్తం రూ.16,92,000 ఉపకార వేతనంగా అందినట్లు పేర్కొన్నారు. ప్రతిభతో పాటు ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఈ పథకం దోహదపడుతోందని తెలిపారు. ఈ సందర్భంగా స్కాలర్‌షిప్‌లు పొందిన విద్యార్థులను మిట్స్ ఫౌండర్, చాన్సలర్ డాక్టర్ ఎన్. విజయభాస్కర్ చౌదరి, ప్రో–చాన్సలర్ ఎన్. ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, వైస్ చాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ తదితరులు అభినందించారు.

# అడవి పొలిమేర నుంచి ఆధ్యాత్మిక వైభవానికి...

- తిరుపతి అంకాళమ్మ ఆలయ చారిత్రక ప్రస్థానం
- శతాబ్దాల చరిత్రకు సజీవ సాక్ష్యంగా నిలిచిన పురాతన దేవస్థానం
- చిదంబరం విగ్రహాల చరిత్రతో ముడిపడిన అరుదైన ఘట్టం
- నేటికీ భక్తుల కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా అమ్మవారి మహిమ

**తిరుపతి రూరల్ – ఆంధ్రనాడు, మే 18:** తిరుపతి నగరంలోని పాత తిరుచానూరు రోడ్డులో ఉన్న శ్రీ అంకాళమ్మ దేవస్థానం కేవలం ఒక స్థానిక ఆలయం మాత్రమే కాదు. చారిత్రక విశిష్టత, ఆధ్యాత్మిక వైభవం, తిరుపతి ప్రాంత అభివృద్ధికి సాక్ష్యంగా నిలిచిన అరుదైన క్షేత్రంగా ఈ ఆలయం ప్రత్యేక గుర్తింపు పొందింది. శతాబ్దాల చరిత్రను తనలో దాచుకున్న ఈ దేవస్థానం ఒకప్పుడు గ్రామ పొలిమేర దేవతగా ప్రారంభమై, నేడు వేలాది మంది భక్తుల విశ్వాస కేంద్రంగా కొనసాగుతోంది. పురాతన కాలంలో తిరుపతి, తిరుచానూరు ప్రాంతాలు రెండు వేర్వేరు గ్రామాలుగా ఉండేవి. ఈ రెండు ప్రాంతాల మధ్య దట్టమైన అడవులు, పొలాలు, కాలిబాటలు మాత్రమే ఉండేవి. ప్రయాణికులు, వ్యాపారులు, భక్తులు అడవి మార్గంలో సంచరించే సమయంలో అడవి జంతువులు, అంటువ్యాధులు, ఇతర ప్రమాదాల బారిన పడకుండా రక్షించాలనే ఉద్దేశంతో అంకాళమ్మను గ్రామ పొలిమేర దేవతగా ప్రతిష్ఠించినట్లు స్థానికులు, చరిత్ర పరిశోధకులు చెబుతున్నారు. తొలినాళ్లలో చెట్టు కింద ఏర్పాటు చేసిన చిన్న రాతి విగ్రహం, పీఠమే అమ్మవారి ఆలయానికి ప్రారంభ రూపంగా ఉండేది.

**చరిత్రలో నిలిచిన 12వ శతాబ్దపు అరుదైన ఘట్టం**

శ్రీ అంకాళమ్మ ఆలయ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత కలిగిన సంఘటన 12వ శతాబ్దంలో చోటుచేసుకున్నట్లు స్థానికులు చెబుతారు. చోళుల కాలంలో జరిగిన మతపరమైన పరిణామాల నేపథ్యంలో చిదంబరం ప్రాంతంలోని గోవిందరాజస్వామి విగ్రహాలకు సంబంధించిన చారిత్రక సంఘటన ఈ ఆలయంతో ముడిపడి ఉందని స్థానిక చరిత్రకారులు వివరిస్తున్నారు. ఆ కాలంలో వైష్ణవ సంప్రదాయానికి చెందిన భక్తులు, ఆచార్యులు చిదంబరం నుంచి శ్రీదేవి, భూదేవి విగ్రహాలను భద్రంగా తీసుకువచ్చి, రక్షణార్థం అంకాళమ్మ ఆలయంలో ఉంచినట్లు స్థానిక కథనాలు చెబుతున్నాయి. అప్పటి నుంచి అమ్మవారితో పాటు ఆ విగ్రహాలకు కూడా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని అంటున్నారు.

**చిన్న పీఠం నుంచి మహాలయంగా రూపాంతరం**



కాలక్రమేణా తిరుపతి నగరం విస్తరిస్తూ అభివృద్ధి చెంద డంతో పాత తిరుచానూరు రోడ్డు పరిసర ప్రాంతాలు కూ డా జనావాసాలుగా మారాయి. ముఖ్యంగా 1970-80 దశాబ్దంలో అశోక్ నగర్ తదితర కాలనీలు ఏర్పడటంతో భక్తుల సంఖ్య పెరిగింది. స్థానిక ప్రజలు, దాతలు, భక్తుల సహకారంతో చిన్న పీఠంగా ఉన్న ఆలయం క్రమంగా పూర్తి స్థాయి దేవాలయంగా రూపుదిద్దుకుంది. గర్భగుడి, మండపం, ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టి ఆలయానికి నూతన రూపాన్ని తీసుకొచ్చారు.

**ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా అమ్మవారి ఆలయం**

అంకాళమ్మను పార్వతీదేవి ఉగ్రరూపమైన కాళికాదేవి స్వరూపంగా భావించినప్పటికీ, ఈ ఆలయంలో అమ్మవారు శాంతమూర్తిగా దర్శనమిస్తారని భక్తుల విశ్వాసం. గతంలో గ్రామ దేవతల ఆరాధనలో భాగంగా నిర్వహించే కొన్ని సంప్రదాయ ఆచారాలు కాలక్రమేణా మార్పుకు లోనయ్యాయి. ప్రస్తుతం కుంకుమార్చనలు, పసుపు-కుంకుమ పూజలు, నిమ్మకాయ దీపారాధనలు ప్రధానంగా కొనసాగుతున్నాయి. ప్రతి మంగళవారం, శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించడం ప్రత్యేక సంప్రదాయంగా కొనసాగుతోంది. ఉదయం పంచామృత అభిషేకాలు, సాయంత్రం పూల అలంకరణలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

**వైభవంగా జరిగే జాతరలు, ఉత్సవాలు**



ప్రతి సంవత్సరం వేసవి కాలంలో నిర్వహించే అమ్మవారి జాతర స్థానికంగా ఎంతో ప్రసిద్ధి చెందింది. ఈ సందర్భంగా అమ్మవారి ఉత్సవ మూర్తిని పురవీధుల్లో ఊరేగి స్తారు. అలాగే దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా పది రోజుల పాటు ప్రత్యేక అలంకరణలు, పూజలు జరుగుతా యి. ప్రతి అమావాస్య రోజున అభిషేకం, ఊంజల్ సేవ, హారతి కార్యక్రమాలు నిర్వహిస్తారు. శ్రావణ మాసం, వేస వి కాలంలో భక్తులు వేపాకులతో చేసిన వస్త్రాలు సమర్పించడం, బోనాలు, చలిమిడి, తీపి పొంగలి నైవేద్యంగా సమర్పించడం అనాదిగా వస్తున్న సంప్రదాయంగా కొన సాగుతోంది. ఒకప్పుడు అడవి మార్గంలో ప్రయాణికులకు రక్షణగా నిలిచిన అంకాళమ్మ అమ్మవారి ఆలయం, నేడు తిరుపతి నగర చరిత్రను, సంస్కృతిని, ఆధ్యాత్మిక వారస త్వాన్ని ప్రతిబింబించే పవిత్ర క్షేత్రంగా నిలిచి భక్తుల విశ్వాసాన్ని చాటుతోంది.

**పాత వైభవం పునరుద్ధరణే లక్ష్యం..**

తిరుపతికి అతి ప్రాచీన ఆలయం ఈ అంకాలమ్మ ఆలయమని, ఆలయానికి పూర్వ వైభవానికి తీసుకురావడమే తమ ప్రధాన లక్ష్యమని అందుకోసం తన శక్తి మేర కృషి చేస్తానని ఆలయ కమిటీ చైర్మన్ కొండా రాజమోహన్ రాయల్ తెలిపారు. గతంలో ఉన్న ఆధ్యాత్మిక వాతావరణం, పూజా కార్యక్రమాల సంప్రదాయాలను తిరిగి పునరుద్ధరించాలని ఆయన అభిప్రాయపడ్డారు. అమావాస్య పూజలు, నెలవారీ ప్రత్యేక పూజలు నిరంతరంగా నిర్వహించడంతో పాటు భక్తుల పెద్ద సంఖ్యలో హాజరయ్యేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, అలాగే ఆలయ ప్రాంగణంలో భక్తుల బసకు అనుకూలమైన వసతులు కల్పిస్తే ఆధ్యాత్మిక అనుభూతి మరింత బలపడుతుందని పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) పాలక మండలి, ఉన్నత అధికారులు అంకా లమ్మ ఆలయ అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. 2008లో కుంభాభిషేకం జరిగిందని, సాధారణంగా 12 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాల్సిన ఈ కార్యక్ర మం ఇప్పటివరకు మళ్లీ జరగలేదని ఆయన గుర్తు చేశా రు. ఆలయ అభివృద్ధి, సంప్రదాయ పూజా విధానాల పు నరుద్ధరణ కోసం టీటీడీ చర్యలు తీసుకొని ఆలయ అభివృద్ధికి సహకారం అందించాలని చైర్మన్ రాజమోహన్ రాయల్ కోరారు.

# వాల్మీకి హక్కుల సాధనకు ఏకమవుతున్న రాయలసీమ నాయకులు

- వాల్మీకుల హక్కులపై ప్రభుత్వాల నిర్లక్ష్యం
- వాల్మీకి హక్కులను విస్మరిస్తే మూల్యం చెల్లించుకోక తప్పదు
- రాయలసీమ జోన్ వాల్మీకుల వాల్మీకి పురం విష్ణు చైతన్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం




**కురబలకోట – ఆంధ్రనాడు, మే 18:** వాల్మీకి జాతి హక్కులను కాలరాయకుండా కాపాడాలని రాయలసీమ జోన్ వాల్మీకి నాయకులు పిలుపునిచ్చారు. అన్నమయ్య జిల్లా వాల్మీకిపురంలో జరిగిన రాయలసీమ జోన్ వాల్మీకి నాయకుల ఆత్మీయ సమావేశం విజయవంతమైంది. ఈ సమావేశానికి అధిక సంఖ్యలో వాల్మీకి నాయకులు, ప్రజలు హాజరయ్యారు. వాల్మీకిపురం వాల్మీకి నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి కర్నూలు, కడప, అనంతపురం, హిందూపురం, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన నాయకులు పాల్గొన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా వాల్మీకి నాయకులు హాజరవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు ప్రభుత్వాలు వాల్మీకులను అవసరాలకు మాత్రమే ఉపయోగించుకుని ఎన్నికల తర్వాత నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకులను ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని, కోల్పోయిన హక్కులను తిరిగి కల్పించాలనే ఆలోచన ఏ ప్రభుత్వానికీ లేదని విమర్శించారు. ఇప్పటికైనా వాల్మీకి సమాజం మేల్కొని, రాజకీయ పార్టీల మోసాలను గుర్తించాలని పిలుపునిచ్చారు. ఇకపై రాజకీయ పార్టీల వలలో పడబోమని, రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకులు ఏకతాటిపైకి వచ్చి తమ హక్కులను సాధించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి వాల్మీకి రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో ఎదగాలని, ఎస్టీ సాధన ద్వారా సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. త్వరలో రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకులందరినీ ఏకం చేసి హక్కుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు వాల్మీకులను ఎస్టీలలో చేర్చకపోవడం వల్ల యువత ఉద్యోగాలు, విద్యలో వెనుకబడిందని, సామాజికంగా, ఆర్థికంగా నష్టపోయిందని అన్నారు. ఇకపై తమ జాతి భవిష్యత్తు దెబ్బతిననివ్వబోమని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సంఘాలకు అతీతంగా కమిటీలు ఏర్పాటు చేసి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కమిటీలు ఏర్పాటు చేసి మహిళలు, యువత, మేధావులను ఉద్యమంలో భాగస్వామ్యం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ నాయకులు విష్ణు చైతన్య,పులి కొండన్న, ఎల్ భాస్కర్, సురేష్, వెంకట్ రెడ్డి, సాకే వెంకటరమణ, ఈశ్వరయ్య, అద్దాల నాగరాజు, ఆనంద, నాగినేని గోవిందు, పులి శ్రీనివాసులు తదితరులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. మహిళలు, యువత అధిక సంఖ్యలో హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# 'డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి'కి 52 వినతులు



**తిరుపతి, ఆంధ్రనాడు, మే 18:** ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి' కార్యక్రమానికి 52 వినతులు అందినట్లు ఆ సంస్థ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది కృషి చేయాలని సిఎండి సూచించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ & ఐటి) పి. అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ & హెచ్‌ఆర్ డి) కే. గురవయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు కె. ఆదిశేషయ్య, జె. రమణాదేవి, ఆర్. పద్మ, ఎం. మురళి కుమార్, ఎన్. శోభా వాలెంటీనా, ఎం. ఉమాపతి, కే. సంపత్ కుమార్, సిహెచ్ రామచంద్ర రావు, ఎస్. రమణ, జనరల్ మేనేజర్లు చక్రపాణి, జగదీష్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు గుడ్‌న్యూస్



**కలికిరి/పీలేరు – ఆంధ్రనాడు, మే18:** నిరుద్యోగ సమస్య లేని ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నా యని పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చిత్తూరులోని కంచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డి డి యు-జి కె వై నర్సింగ్ ఉచిత శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాల పోస్టర్‌ను ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సోమవారం నగిరిపల్లిలోని తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత హాస్టల్ వసతితో పాటు నర్సింగ్ శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తయిన తర్వాత సర్టిఫికెట్‌తో పాటు 100% ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారు. చంద్రబాబు ప్రభుత్వం యువత భవిష్యత్తుకు భరోసా ఇస్తోంది. ఈ సువర్ణావకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ చిరంజీవి మాట్లాడుతూ "అభ్యర్థులు రేషన్ కార్డు, ఓటర్ ఐడీ, విద్యార్హత సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, 4 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో పీలేరులోని స్కిల్ ట్రైనింగ్ సెంటర్, అజంతా మిట్ట, మదనపల్లి రోడ్డు, స్టేట్ బ్యాంక్ ఎదురుగా సంప్రదించాలి. శిక్షణ కాలంలో యూనిఫాం, స్టడీ మెటీరియల్ కూడా ఉచితంగా అందిస్తామని తెలిపారు. సంప్రదించాల్సిన నంబర్: 8142040756. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ లాంటి ధార్మిక సంస్థలో అధర్మాలు

**-టీటీడీ ఉద్యోగులు, కార్మికులు సమస్యలు పరిష్కారించాలి:కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్**
**- టీటీడీ పరిపాలన భవనం ఎదుట కాంగ్రెస్ పార్టీ ధర్నా**




**తిరుపతి –ఆంధ్రనాడు, మే 18:** టీటీడీలో పనిచేస్తున్న వేలాది మంది ఉద్యో గులు, కార్మికులు సమస్యలను పరిష్క రించడంలో టిటిడి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ తెలిపారు. సోమవారం టిటిడి పరిపాలన భవనం మీదట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, టిటిడి పారిశుద్ధ్య కార్మికులతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చింతామోహన్ మీడియాతో మాట్లాడారు. టీటీడీ ధార్మిక సంస్థలో వేలాది మంది ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తున్నా రని, వారి సమస్యలు తీర్చడంలో ఉన్నతాధి కారులు కాలయాపన చేస్తున్నారు. 12వ పీఆర్సీ, 4 పెండింగ్ డిఏలు వెంటనే ఇవ్వాల న్నారు. ఆరు లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు కష్టపడి పని చేస్తున్నారని, ప్రజలకు సేవ చేస్తున్న ఉద్యోగస్తులను ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. గత ఎనిమిది సంవత్సరాలుగా పీఆర్సీ ప్రకటించకపోవడం దారుణమన్నారు. బోనస్, పెండింగ్ డిఏలు వెంటనే ఇవ్వాలన్నారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం, ఉద్యోగస్తుల బోనస్, 4 డి ఏ లు ఆపిన రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డారు. 30 వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఉద్యోగులకు బకాయలు చెల్లించాలన్నారు .ఎరువుల ధరలు బాగా పెరిగిపోయింది. వ్యవసాయం చేయడానికి రైతులకు ధైర్యం చాలడం లేదన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు రాబోవు రోజుల్లో 125 రూపాయలు పలికే అవకాశం ఉందన్నారు. గ్యాస్ ధర పెరిగింది. నిత్యవసర వస్తువులు ధరలు ఆకాశమంత ఎత్తుకు పెరిగింది. ఈ పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి బాగా బలహీనమైపోయింది. టీటీడీ ధార్మిక సంస్థలు అధర్మాలు జరుగుతున్నాయన్నారు. టీటీడీ పారిశుద్ధ్య కార్మికులతో మల, మూత్రాలను కడిగించుకుంటున్నారని, వారికి రూ. పదివేల రూపాయలు ఇస్తున్నారని తెలిపారు. నెలకు రూ 30 వేల రూపాయలు వేతనం, రిస్క్ అలవెన్స్ రూ. పదివేల రూపాయలు ఇవ్వాలన్నారు. టీటీడీలో మహిళా పారిశుద్ధ్య కార్మికులపై వేధింపులు ఎక్కువైందన్నారు. హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ సూపర్వైజర్లు జాగ్రత్తగా ఉండాలి చింతామోహన్ హెచ్చరించారు. ధర్నా అనంతరం టిటిడి పరిపాలన భవనంలో వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్ యాదవ్, రావణ్, దాసరి చిరంజీవి, తేజోవతి, శాంతి యాదవ్, ముని శోభ, సమీఉల్లా తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో గంగచాటు ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ దేగల ప్రభాకర్




**పలమనేరు– ఆంధ్రనాడు, మే 18 :** పలమనేరు మున్సిపాలిటీ పరిధిలోని గంటావూరు బీసీ కాలనీలో సోమవారం నాడు గంగచాటు ఏర్పాట్లను పలమనేరు డీఎస్పీ దేగల ప్రభాకర్ పరిశీలించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు, కమిటీ సభ్యులకు సూచించారు.ఏర్పాట్ల పరిశీలన అనంతరం డీఎస్పీ దేగల ప్రభాకర్ తన కుటుంబ సమేతంగా గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ మురుగన్, పలమనేరు గంగమ్మ గుడి చైర్మన్ శ్రీధర్ నాయుడు మరియు కమిటీ సభ్యులు డీఎస్పీని శాలువాతో ఘనంగా సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా ప్రసాద వితరణ





**పలమనేరు– ఆంధ్రనాడు, మే 18 :** స్థానిక శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారిని దర్శించుకోవడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ గందోడి మంజునాథ్ ఆధ్వర్యంలో భక్తులకు ఘనంగా ప్రసాద పంపిణీ కార్యక్రమం చేపట్టారు. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఎం.టి.ఆర్. ప్రసాద్, రెడ్డప్ప, బాబు, వీరప్పలతో పాటు ఇతర కమిటీ సభ్యులు, అర్చకులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి: సిపిఎం డిమాండ్



**పలమనేరు– ఆంధ్రనాడు, మే 18 :** కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గిరిధర్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడాతూ... కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై అదనంగా మూడు రూపాయలు పెంచి, సామాన్య, మధ్యతరగతి ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపిందని ఆయన మండిపడ్డారు. ఇరాన్, అమెరికా, ఇజ్రాయిల్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణాన్ని సాకుగా చూపుతూ, ఆయిల్ సంక్షోభం ఉందనే నెపంతో ధరలు పెంచడాన్ని సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని గిరిధర్ గుప్తా స్పష్టం చేశారు. ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి సామాన్య ప్రజలు బ్రతకడానికే ఇబ్బంది పడుతుంటే, ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసిన వెంటనే ఈ విధంగా ధరలు పెంచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. "పెంచిన పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలి. లేని పక్షంలో ప్రజా సమస్యలపై దశలవారీగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం." అన్నారు. ఈ నిరసన ధర్నాలో సిపిఎం పార్టీ సభ్యులు ధనమ్మ, అమ్మరమ్మ, సంజయ్, హరి, నందిని, సంజనలతో పాటు ప్రజానాట్య మండలి కార్యదర్శి ప్రతాప్ తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రికి స్వాగతం పలికిన పుష్పావతి యాదవ్



**తిరుపతి -ఆంధ్రనాడు, మే 18:** రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి, తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ కు రేణిగుంట విమానాశ్రయంలో సోమవారం తెలుగుదేశం పార్టీ సీనియర్ రాష్ట్ర నేత పుష్పావతి యాదవ్ ఘనంగా స్వాగతం పలికారు. మంత్రికి శాలువాతో సత్కరించి తిరుమల శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి కంకణాల రజనీకాంత్ నాయుడు, టిడిపి రాష్ట్ర నేతలు బుల్లెట్ రమణ, కృష్ణ యాదవ్‌లు పాల్గొన్నారు.

## మదరథెరిసా ఇంజనీరింగ్ కళాశాల హెచ్ఓడీ లోకేష్‌కు 'డాక్టరేట్' ప్రధానం



**గంగవరం– ఆంధ్రనాడు, మే 18 :** మండలంలోని మదరథెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డ డేటా సైన్స్ విభాగపు అధిపతిగా పనిచేస్తున్న లోకేష్‌కు చెన్నైలోని ప్రతిష్ఠాత్మక ఎస్ఆర్ఎం యూనివర్శిటీ డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసిందని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు వెల్లడించారు.కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అత్యంత కీలకమైన 'డీప్ లర్నింగ్' అనే అంశంపై లోకేష్ గత మూడు సంవత్సరాలుగా విస్తృత పరిశోధనలు చేశారన్నారు. ఆయన సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని పరిశీలించిన ఎస్ఆర్ఎం యూనివర్శిటీ, ఈ ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ డిగ్రీని అందజేసినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.లోకేష్ గత 15 సంవత్సరాలుగా మదరథెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో అధ్యాపకుడిగా సేవలందిస్తూ, విద్యార్థుల ప్రగతికి ఎంతో కృషి చేస్తున్నారు. ఆయన సాధించిన ఈ విజయానికి గాను కళాశాల యాజమాన్యం మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.డాక్టరేట్ అందుకున్న లోకేష్‌ను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ రవీంద్రబాబు, చైర్మన్ సునీల్, ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి, డైరెక్టర్ రాజేందర్ రెడ్డి మరియు ఇతర విభాగాధిపతులు , అధ్యాపక బృందం అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. లోకేష్ సాధించిన ఈ ఘనత కళాశాలకే గర్వకారణమని వారు కొనియాడారు.

## పలమనేరు గంగమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**- రూ. 8.95 లక్షల ఆదాయం**





**పలమనేరు– ఆంధ్రనాడు, మే 18 :** స్థానిక శ్రీ తిరుపతి గంగమ్మ దేవస్థానంలో సోమవారం హుండీ కానుకల లెక్కింపును శాస్త్రోక్తంగా, పారదర్శకంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకలను అధికారులు, కమిటీ సభ్యుల సమక్షంలో లెక్కించారు. కానుకల వివరాలు రూ. 8,95,950/- (ఎనిమిది లక్షల తొంభై ఐదు వేల తొంభై వందల యాభై రూపాయలు), బంగారం 1 గ్రాము 600 మిల్లీగ్రాములు, వెండి 37 గ్రాములు ఆదాయం సమకూరిందని వారు పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో మదనపల్లి డివిజన్ దేవదాయ శాఖ ఇన్స్పెక్టర్ పి. శశి కుమార్, ఆలయ కార్యనిర్వహణాధికారి పి. రమణ పాల్గొని పర్యవేక్షించారు. దేవస్థాన చైర్మన్ శ్రీధర్ నాయుడు, కమిటీ సభ్యులు విజయశేఖర్, రాజేష్, మురళీ, ఆనంద తీర్థ, ఈశ్వర్ ప్రసాద్, చిన్ని, కుట్టి, జిల్లేడు అరుణ్ కుమార్, మురళీకృష్ణ, సుదర్శన్ బాలాజీ, కోటేశ్వర్లు,సురేష్, పర్వీన్, వారితో పాటు దేవస్థాన అర్చకులు, సిబ్బంది గ్రామ పెద్దలు మరియు అమ్మవారి భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని లెక్కింపులో పాల్గొన్నారు.

## రక్తదానం ప్రాణదానంతో సమానం

**- గట్టు తిరుణాలలో హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమం**
**- 30వ బ్రాంచ్ ఇన్చార్జిగా మంజు బాధ్యతలు స్వీకారణ**





**మదనపల్లి -ఆంధ్రనాడు, మే 18:** గట్టు వెంకటేశ్వర స్వామి తిరుణాల సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి జ్యూస్, అరటిపండ్లు, పూల మొక్కలు అందించి అభినందించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు అబుబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలను విస్తరింప జేస్తున్నామని తెలిపారు. హెల్పింగ్ మైండ్స్ 30వ శాఖగా గట్టులో మంజు ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించి రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

## గుడి వివాదంలో దాడులు దురదృష్టకరం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు**



**మదనపల్లి -ఆంధ్రనాడు, మే 18:** దాడులు మంచి సంస్కృతి కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. స్థానిక బెంగుళూరు రోడ్డు, కుమారపురం వద్ద గుడి గురించి జరిగిన గొడవలకు అధికార వైఫల్యం స్పష్టంగా ఉందని అన్నారు. సమస్య పరిస్కారం కోసం కూర్చొని మాట్లాడుకోకుండా ఇలా గొడవలు చేసుకోవడం బాధాకరం. అందరూ ఒకే చోట ఉంటారు. పైగా అందరూ ఒకరికి ఒకరు బంధువులే. రాజకీయ, అధికార వర్గాల్లో పలుకుబడి ఉంది. చర్చలు ద్వారా సమస్య పరిష్కరించుకోవాల్సిన అంశం అని అన్నారు. రెండు, మూడు నెలలుగా నడుస్తున్న వ్యవహారం అయినా పోలీసులు, రెవిన్యూ అధికారుల నిర్లక్ష్య వైఖరి కూడా గొడవలకు కారణం అన్నారు. సరైన పద్ధతిలో స్పందించి సమస్య పరిష్కరించి ఉంటే రెండు గ్రూపులు మధ్య దాడులు చేసుకునే దుస్థితి ఉండేది కాదన్నారు. దాడులు మంచి పద్ధతి కాదని, వెంటనే అధికారులు జోక్యం చేసుకుని రెండు వర్గాలతో చర్చించి సమస్య పరిష్కరించాలని కోరారు.

## అమ్మవారిని సేవలో కర్ణాటక డిప్యూటీ సీఎం



**తిరుపతి రూరల్ -ఆంధ్రనాడు, మే 18:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని సోమవారం కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయం వద్ద డిప్యూటి ముఖ్యమంత్రికి ఆలయ ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ ముని చంగల్రాయులు, ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## పీలేరు చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

### - ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి



**పీలేరు-ఆంధ్రనాడు, మే 18:** పీలేరు పట్టణానికి మణిహారంలా నిలిచిన అయ్యప్పనాయుని చెరువును సుందరీకరించి, ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు. పీలేరు పట్టణంలోని యల్లమంద క్రాస్ వద్ద ఉన్న అయ్యప్పనాయుని చెరువు సుందరీకరణ తొలి దశ పనులను ఎమ్మెల్యే సోమవారం సాయంత్రం పరిశీలించారు. చెరువు మొరవపై నుంచి పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులను పనుల నాణ్యతా ప్రమాణాలు, అమలు విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "పీలేరు ప్రజల చిరకాల కోరిక అయిన అయ్యప్పనాయుని చెరువు అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వంలో ప్రారంభించాం. వాకింగ్ ట్రాక్, ఆధునిక లైటింగ్, పార్క్, బోటింగ్ సౌకర్యాలతో చెరువును అందంగా తీర్చిదిద్దుతాం. ప్రస్తుతం ఉన్న మురికి నీటిని తొలగించి, స్వచ్ఛమైన నీటితో చెరువును పర్యాటక ఆకర్షణగా మార్చే ప్రక్రియ మొదలైంది" అని తెలిపారు. పనుల్లో ఎలాంటి నాణ్యతా లోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శివ కుమార్, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, స్థానికులు, అభిమానులు పాల్గొన్నారు.

## వైసిపి కుట్రలను ప్రజలు గమనిస్తున్నారు

### - మహేష్ యాదవ్, తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్




**తిరుపతి -ఆంధ్రనాడు, మే 18:** వైఎస్సార్ సీపీ నాయకులు పనిగట్టుకుని అభం శుభం తెలియని నాపై కబ్జా నింద వేయడం తగదని తాతయ్య గుంట గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్ తెలియజేశారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో సూరయ్య కట్ట లోని ఇంటి యజమాని తంగరాజు తో పాటు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ఇంటి కబ్జా ఉదంతాన్ని తనపై రుద్దడానికి ప్రయత్నించిన వైసిపి కుట్రను ప్రజలు తెలుసుకోవాలని తాను కబ్జా చేశానని ఆరోపణలు చేసిన ఇంటి యజమాని తో కలిసి మీడియా ముందు నిజాలను మీడియాకు తెలియజేస్తూ నిజం నిప్పు లాంటిది అని తెలియజేశారు.

## బంగారు తిరుచ్చిపై బలరామకృష్ణుని అభయం

**తిరుపతి రూరల్ -ఆంధ్రనాడు, మే 18:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయం అయిన శ్రీ బలరామ కృష్ణ స్వామి సోమవారం బంగారు తిరుచ్చి పై మాడ వీధుల్లో ఊరేగుతూ భక్తులకు అభయమిచ్చారు. బలరామకృష్ణ స్వామి జన్మ నక్షత్రమైన రోహిణి నక్షత్రం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా మూలవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి వివిధ సుగంధ ద్రవ్యాలతో అభిషేకించారు. సాయంత్రం రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ బలరామకృష్ణ స్వామిని వైభవ శోభాయమానంగా అలంకరించి బంగారు తిరుచ్చిపై కొలువుదీర్చి తిరువీధుల్లో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో హరేంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, సూపరింటెండెంట్ రమేష్, సురేష్, ముని చంగల్రాయులు, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, చలపతి ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.



## కూటమి నాయకుల చొరవతో

# బెంగళూరు, కుప్పంకు వెళ్లే రహదారికి మహర్దశ

- గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో మొదలుపెట్టి ఆగిపోయిన రోడ్డు పనులు
- నాలుగు రోజుల్లో పూర్తి చేస్తామంటున్న సబ్ కాంట్రాక్టర్



**పుంగనూరు -ఆంధ్రనాడు, మే18:** పుంగనూరు పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్టపై రోడ్డు శాశ్వత పరిష్కారంగా గత వైఎస్ఆర్ ప్రభుత్వంలో రోడ్డు పనులు మొదలుపెట్టి అర్ధాంతరంగా పనులు ఆపేయడంతో పుంగనూరు నుండి బెంగళూరుకు , కుప్పంకు, ప్రయాణించే ప్రధాన రహదారి అయినటువంటి పుంగమ్మ చెరువు కట్ట పైన డబుల్ రోడ్డు వేస్తారు అనుకున్న సమయంలో పనులు ఆపేయడం జరిగింది, అప్పటినుండి ప్రతిరోజు బెంగళూరు కుప్పంకు ప్రయా ణించే బస్సులు కావచ్చు, ఖరీదైన కార్లు కావచ్చు, ట్రాన్స్పోర్ట్ బండ్లు కావచ్చు, ద్విచక్ర వాహనాలు కావచ్చు ఇలా ప్రతి ఒక్కరూ పుంగమ్మ చెరువు కట్ట దాటి వెళ్లాలంటే నరకయాతన పడాల్సి వస్తుందని రోడ్డు మరమ్మత్తులో భాగంగా పెద్ద పెద్ద కంకర రాళ్లు వేయడంతో వాహనదారులు చాలా ఇబ్బందులకు గురై వారి వాహనాలు పంచర్, మరియు టైర్లు పగిలిపోవడం లాంటి గతంలో ఎన్నో జరిగాయని , వాహనదారులు, ఆవేదన చెందుతూ, పుంగనూరు కట్ట ఆనుకుని ఉన్న ఇళ్ల కు వాహనాలు వెళ్ళేటప్పుడు దుమ్ము ఎక్కువ రేగి ఇళ్లల్లోకి దూరి వారు



అనారోగ్యానికి గురవుతున్నారని , అదేవిధంగా పెద్ద కంకర రాళ్లు వాహనాల చక్రాల కింద పడి స్పీడ్ గా వెళ్లి ఇళ్ల దగ్గర వెళుతున్న వారికి కంకర రాళ్ల దెబ్బకు గాయాలు తగలడం లాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నవే, ఈ సమస్యను గమనించిన ముఖ్యంగా బిజెపి నాయకులు,, నరసింహులు, నానబాల కుమార్, బిజెపి ముస్లిం మైనార్టీ నాయకుడు అయూబ్ ఖాన్ ఆర్ అండ్ బి,అధికారులతో సంప్రదించి సమ స్యను ఇతర అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ముఖ్యంగా జిల్లా కలెక్టర్ సహకారంతో, పుంగనూరు నుండి బెంగళూరు కుప్పం కు వెళ్లే రహ దారిని శాశ్వత పరిష్కారంగా పనులు మొదలు పెట్టడం సంతోషంగా ఉందన్నారు, ఈ రోడ్డుకు శాశ్వత పురస్కారం లభిస్తుం డడంతో, పుంగనూరు ప్రాంతంలో, ప్రఖ్యాతగాంచిన శక్తిపీఠం శ్రీ బోయకొండ గంగమ్మ దేవస్థానం ఉన్నది అమ్మవారిని దర్శనం కోసం కర్ణాటక నుండి ఇటు తమిళనాడు నుండి కుప్పం మీదుగా తరచూ భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తూ ఉంటారు వారం దరూ కూడా ఈరోజు సంతోషం వ్యక్తం చేస్తున్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు , నాన బాల కుమార్, నరసింహులు, ముస్లిం మైనార్టీ నాయకుడు , అయూబ్ ఖాన్, కట్ట కింద పాల్యం కు చెందిన నాగరాజా, జనసేన పార్టీ నాయకులు, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# తిరుపతిని డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దాలి...

- యువతను గంజాయి, డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుదాం...
- జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి...

**తిరుపతి -ఆంధ్రనాడు,మే 18 :** ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని గంజాయి డ్రగ్స్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జనసేన పార్టీ తిరుపతి నగర అధ్యక్షులు రాజారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం బైరాగి పట్టణంలోని తన కార్యాలయంలో రాజారెడ్డి మీడియాతో మాట్లాడారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో గంజాయి డ్రగ్స్ బారిన పడి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ స్వార్థ రాజకీయాలకు గంజాయి కి డ్రగ్స్ కు అలవాటు చేసి వారి చేత చేయరాని పనులు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల వైసీపీ తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ భూమన అభినయ రెడ్డి ముఖ్య అనుచరుడు భాను ను గంజాయి కేసులో తిరుపతి ఈస్ట్



పోలీసులు అరెస్టు చేసిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. తిరుపతిలో గంజాయి డ్రగ్స్ ను ప్రోత్సహిస్తున్నది వైసిపి నాయకులేనని, యువత తమ బంగారు భవిష్యత్తును అర్ధాంతరంగా ముగిసిపోయేలా చేస్తున్నారని చెప్పారు. తిరుపతి నగరంలో యువత విద్యార్థులను గంజాయి డ్రగ్స్ బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని తెలిపారు. జనసేన పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పటికే గంజాయి డ్రగ్స్ ను రాష్ట్రం నుండి తరిమి వేయాలని కంకణం కట్టుకున్నారని చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జన సైనికులు వీర మహిళలు గంజాయి ని లేకుండా చేసేందుకు శ్రీకారం చుట్టారన్నారు. తిరుపతిలో గంజాయి మత్తులో యువత ఏమి చేస్తున్నారు తెలియని పరిస్థితి ఏర్పడిందన్నారు. గంజాయి డ్రగ్స్ ను ప్రోత్సహిస్తున్న వారు ఎంతటి వారైనా పోలీసులు కఠినంగా శిక్షించి కేసులు నమోదు చేయాలన్నారు. ఇప్పటికే జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ యంత్రాంగం డ్రగ్స్ ను నివారించేందుకు ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేశారన్నారు. ఏది ఏమైనా పార్టీలకతీతంగా అందరూ ఏకమై ప్రజాసంఘాలతో పాటు ముందుకు వచ్చి తిరుపతి నగరంలో గంజాయి డ్రగ్స్ ను లేకుండా తరిమి వేయాలన్నారు. గంజాయి డ్రగ్స్ ను ప్రోత్సహిస్తున్న రాజకీయ నాయకులు ఎవరైనా సరే అటువంటివారిని తిరుపతి నగరం నుంచి వెలివేయాలని జనసేన పార్టీ నగర అధ్యక్షులు రాజారెడ్డి హెచ్చరించారు.

## గుడి వివాదం ఘర్షణకు దారి

### - 16 మందికి గాయాలు



**మదనపల్లి -ఆంధ్రనాడు, మే 18:** గుడి నిర్మాణం విషయంలో తలెత్తిన వివాదం ఇరు వర్గాల మధ్య ఘర్షణకు దారి తీసి 16 మంది గాయపడిన సంఘటన పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణంలోని గాంధీపురానికి చెందిన రెడ్డెమ్మ ఇటీవల బీటీ కళాశాల మైదానం ఎదురుగా ఉన్న ట్రస్టు స్థలంలో ఓం శక్తి అమ్మవారి ఆలయాన్ని నిర్మించింది. అయితే ఆ స్థలానికి సమీపంలో కుమారపురం వాసులకు చెందిన పూర్వీకుల కాలంనాటి కట్టకింద గంగమ్మ గుడి ఉండగా, ఆ గుడికి వెళ్లే దారిలో కొత్త ఆలయం అడ్డంగా నిర్మించారని స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ఇరు వర్గాల మధ్య కొంతకాలంగా వివాదం కొనసాగుతోంది. ఇటీవల ఎమ్మెల్యే షాజహాన్ బాష జోక్యంతో వివాదం సద్దుమణిగినప్పటికీ, సోమవారం ఆలయ నిర్మాణానికి సంబంధించిన ఇనుప తలుపులు తీసుకురావడాన్ని కుమారపురం వాసులు అడ్డుకోవడంతో మళ్లీ ఉద్రిక్తత నెలకొంది. మాటామాటా పెరగడంతో ఇరువర్గాలు పరస్పరం దాడులకు దిగాయి. సమాచారం అందుకున్న వన్‌టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తేవడానికి ప్రయత్నించినప్పటికీ, కొంతసేపు ఉద్రిక్తత కొనసాగింది. ఈ ఘటనలో రెడ్డెమ్మ వర్గానికి చెందిన పలువురు, మరోవర్గానికి చెందిన రవీంద్ర తదితరులు కలిపి మొత్తం 16 మంది స్వల్పంగా గాయపడ్డారు. ఇదిలావుండగా రవీంద్ర వర్గం ఎస్పీ కార్యాలయానికి చేరుకుని ఫిర్యాదు చేసింది. గంగమ్మ జాతర సందర్భంగా గుడికి వెళ్లే మార్గం సమస్యగా మారిందని వారు పేర్కొన్నారు. వన్‌టౌన్ ఎస్ఐ చంద్రశేఖర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఇరువర్గాలను విచారించారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.

## డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ లక్ష్మీనారాయణ



**తిరుపతి -ఆంధ్రనాడు, మే 18:** డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ తిరుపతి జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ లక్ష్మీ నారాయణ ( శ్రీకాళహస్తి)ను ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు.

సోమవారం తిరుపతిలోని ఒక ప్రైవేటు హోటల్లో జిల్లా డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డెంటల్ అసోసియేషన్ జాతీయ నాయకులు డాక్టర్ పి సునీల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. డాక్టర్ సి.ఎస్ ప్రీతంను అధ్యక్షునిగా, తిరుపతి జిల్లా డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సి ప్రీతి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సూర్య నారాయణ రాజులతో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి ప్రీతిలు మాట్లాడుతూ... డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయాలని తీర్మానించారు. మొదటగా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి పాదాల చెంతన నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం, ఆ స్వామి ఆశీస్సులతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరింప చేయనున్నట్లు చెప్పారు. త్వరలో రాష్ట్ర కార్యవర్గాన్ని విజయవాడలో జరగబోయే డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ సమావేశంలో ఎన్నుకోనున్నట్లు తెలిపారు. మనమంతా ఐక్యంగా ఉంటే రాష్ట్ర ప్రభుత్వంలో ప్రత్యేక గుర్తింపు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు దంత వైద్య సమస్యలపై అవగాహన లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున జిల్లాలో త్వరలో అసోసియేషన్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు .ఈ సమావేశానికి జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన డెంటల్ డాక్టర్లందరూ హాజరయ్యారు.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P., Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733